కథాకేళి

మాసపత్రిక

సంపుటి: 8 సంచిక: 4

**జనవరి, 2014**

●

ఎడిటర్:

**యం. నాగకుమారి**

●

సంవత్సర చందా:

**రు. 120/-** (పోస్టేజితో సహా)

ఎమ్.ఓ. / డి.డి. / చెక్

పంపించవలసిన చిరునామా:

**CRESCENT PUBLICATIONS**

29-25-43A, Vemuri Vari Street

Suryarao Pet, VIJAYAWADA - 520 002

Phone: 0866 - 6663666, Fax: 6640666

ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్:

'CRESCENT PUBLICATIONS'

**Indian Overseas Bank**

A/c. No. 00260200002463

IFS Code: IOBA0000026

●

E-Mail: crescent.vja@gmail.com

www.kathakeli.net

●

**ముఖచిత్రం: డా॥ ఉదయ్‌కుమార్**

**కథలకు చిత్రాలు: పాణి, శివాజి**

**పేజి లే-అవుట్: గిరిధర్**

Printed, Published and Owned by M. Rama Rao at 29-25-43A, Vemuri Vari Street, Suryarao Pet, Vijayawada - 520 002 and Printed at Ratna Printing Works, 28-19-29, Janda Street, Arundel Pet, Vijayawada - 520 002, Andhra Pradesh.

Editor: M. NAGAKUMARI


**ఇం**తవరకూ వచ్చిన తరువాత 'సమైక్యాంధ్ర' సాధ్యమేనా? అసలు రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడానికి, ఉండడానికీ అవకాశాలు ఉన్నాయా?

'లేద'నే విషయం అందరికీ తెలుసు... కానీ ఎప్పుడనేదే తెలియదు. మరి ఎందుకీ కోట్లాటలు, సాగదీతలు...?

ఇది చరిత్ర, సంస్కృతుల మధ్య సంఘర్షణ కాదు. కేవలం రాజకీయ పరమైన సమస్య. ఈ విషయం సామాన్యులకు సైతం ఇప్పుడిప్పుడే అర్ధమవుతోంది. విభజన అనివార్యమనేది స్పష్టం. ఎలా...? అనేదే తేలవలసి ఉంది.

'అన్నదమ్ముల్లా విడిపోదాం...' అనేది ఒకప్పుడు తెలంగాణా వాదుల సూచన. విభజన అనివార్యమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అంత సున్నితంగా విడిపోగల అవకాశాలూ లేవు. ఏ విషయాన్నయినా ప్రాంతీయ భావంతోనే చూస్తున్న పరిస్థితుల్లో ఈ సాగదీత మరింత కాలం కొనసాగితే మనస్పర్ధలు, ప్రాంతీయ బేధాలూ మరింత ముదరడం తప్ప ఇతర ఫలితమేమీ ఉండకపోవచ్చు.

సమైక్యత, విభజన అంశాలు ఇప్పుడు సాధారణ ఎన్నికలు – వాటిలో గెలుపోటముల చుట్టూనే తిరుగుతున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకుంటున్న ప్రతి అడుగులోనూ ఈ విషయం స్పష్టంగా కన్పిస్తోంది. తెలంగాణ ముసాయిదా బిల్లును ప్రత్యేక విమానంలో పంపించిన అత్యుత్సాహం కూడా ఈ విషయాన్ని స్పష్టంగా సూచిస్తోంది. టెక్నాలజీ ఎంతగానో అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో – ఇ-గవర్నెన్స్ వైపు దూసుకుపోతున్న మనం ఒక డాక్యుమెంట్‌ని ప్రత్యేక విమానంలో పంపించి లక్షల, కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవసరమా? అనే ప్రశ్న ఉదయించక పోవడం దీనికి పరాకాష్ట.

ఇరు ప్రాంత ప్రజలలోను, రాజకీయ పార్టీలలోను, ప్రజాప్రతినిధులలోను, చివరకు రాష్ట్ర మంత్రివర్గంలో సైతం 'విభజన' ఇప్పటికే వచ్చేసింది.

రాజకీయాల సంగతి కాసేపు ప్రక్కన పెడదాం. 'మేము కలిసి ఉండలేం' అంటున్న వారిని ఎంత

# కలిసి ఉంటే కలదా సుఖం?

కాలం కలిపి ఉంచగలం? ఎలా కలిపి ఉంచగలం? బలవంతంగా కలిపి ఉంచడం వల్ల ఒనగూరే ప్రయో జనం ఏమిటి? సమైక్యాంధ్ర వాదులు సమాధానాలు వెదకవలసిన ప్రశ్నలు ఇవి.

జై తెలంగాణ ఉద్యమాలతోను, జై సమైక్యాంధ్ర ఉద్యమంతోనూ మనం ఇప్పటికే ఎంతో నష్టపో యాం. ఎప్పటికీ పూడ్చలేని నష్టం ఇది. మరింత నష్టం వాటిల్లక ముందే సమస్యను పరిష్కరించు కోకపోతే ఇరుప్రాంతాలూ ఎప్పటికీ తేరుకోలేని విధంగా నష్టపోవడం ఖాయం.

విభజన అంశంలో ప్రధాన సమస్య 'హైదరా బాద్' నగరం. సంవత్సరాల తరబడి ఎంతగానో అభివృద్ధి చేసుకున్న నగరాన్ని వదులుకోవడానికి అటు తెలంగాణవారు గాని, ఇటు సీమాంధ్ర ప్రజలు గానీ సిద్ధంగా లేరు. ఈ సమస్యకు సమాధానం దొరికితే అసలు సమస్య పరిష్కారమైనట్లే.

'ఉమ్మడి రాజధాని' ప్రతిపాదన వల్ల సీమాంధ్ర ప్రాంతవాసులకు ఒనగూడే ప్రయోజనమూ అంతంత మాత్రమే. ఒక రాష్ట్ర రాజధాని వేరొక రాష్ట్రంలో ఉండడం ఆచరణ సాధ్యమేనా? రేపు అక్కడ సీమాం ధ్ర రాష్ట్ర నాయకులకు గౌరవ మర్యాదలు దక్కుతా యన్న గ్యారంటీ ఎవరు ఇస్తారు? ఇది మరికొన్ని కొత్త సమస్యలకు దారితీసే అవకాశమే ఎక్కువ.

'సమైక్యవాదాన్ని' పట్టుకుని వేలాడుతూ కాల యాపన చేసేకంటే విడిపోతే తమకు కావలసిందే మిటో చర్చించే దిశగా ఆలోచన చేయడం మంచిదనే అభిప్రాయం సాధారణ ప్రజలలో ఎక్కువగా కన్పి స్తోంది. ఇప్పటికే పారిశ్రామికంగాను, వ్యాపార రంగంలోనూ తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న మన రాష్ట్రం వీలైనంత త్వరగా ఈ సమస్య నుంచి బయటపడాలనేది సామాన్యుల ఆకాంక్ష.

సాంకేతికంగా పురోగమిస్తున్న ప్రస్తుత పరి స్థితుల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవడం వంటి అంశాలు పెద్ద సమస్య కానే కాదు. నిధులు పుష్కలంగా ఉంటే ఈ విషయంలో ఆలోచించ వలసిన అవసరమే లేదు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనంత గొప్పగా అధునాతన రాజధాని నగరాన్ని ఏర్పాటు చేసుకోవడం సీమాంధ్ర వాసులకు ఎంతో సులభమవుతుంది.

హైదరాబాద్‌లో ఆంధ్ర ప్రాంతవాసులకు, వారి ఆస్తులకూ రక్షణ కల్పించడం; హైకోర్ట్, జాతీయ విద్యాసంస్థలు వంటి రాష్ట్ర అవసరాలు; విభజన వల్ల విద్యార్థులు, ఉద్యోగులకు వచ్చే ఇబ్బందులు; సీమాంధ్రలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు; జలవనరులు, విద్యుత్ పంపిణీ వంటి అంశాలు; ఆస్తులు, అప్పుల విభజన... వంటి అంశాలపై మేధావులు దృష్టి సారించవలసిన సమయమిది.

రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులూ తమ తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాకు లాటలు మాని, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తేనే ఈ సమస్య తొందరగా పరిష్కారమవు తుంది. మనం ఇలా కలహించుకుంటూ పోతే మన రాష్ట్ర అభివృద్ధిని మనమే పొరుగు రాష్ట్రాలకు అందించిన వాళ్లమవుతాం.

సామాన్య ప్రజల మనోగతాన్ని తెలుసుకుని, వారి అభిప్రాయాలకు కూడా విలువ ఇచ్చే పరిస్థితి ఎప్పుడూ కనబడదు. అసలు ఈ విషయంలో సామాన్య ప్రజలు ఏమనుకుంటున్నారనే విష యాన్ని ఎవరూ పట్టించుకున్న దాఖలాలే లేవు. రాజకీయాలు పక్కన పెట్టి, సామాన్య ప్రజల మనోభావాలను పరిగణనలోనికి తీసుకుంటేనే ఈ సమస్యకు తొందరగా పరిష్కారం కనుగొనగలమనే విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలి.